# చదవాలి చదవాలి చిన్నా...

పల్లవి : చదవాలి చదవాలి చిన్నా
చదువే మన భవిత చిన్నా ..చదవాలి..

చరణం: చక్కగా చదవాలి – చక్కగ చదివించాలి ..2..
మనం ఎదిగి తనువు ఒదిగి
తోటి వారి ప్రగతికి తోడవ్వాలి ..మనం.. ..చదవాలి..

చరణం: చదువే మన జీవితమని – తెలిసి నడచుకోవాలి
తెలిసి కొని జీవితాన – మంచి విద్య నేర్వాలి
..చదువే.. ..చదవాలి..

చరణం: విజ్ఞాన రంగంలో – ప్రగతిని సాధించాలి
పుడమికే వన్నె తెచ్చు – మంచి పేరు పొందాలి
..విజ్ఞాన.. ..చదవాలి..

చరణం: నవ సమాజ నిర్మాణపు – తొలి అడుగే చదువు
ఆ చదువు పొందుటకు – నువ్వు వెయ్యి అడుగు
..నవ.. ..చదవాలి..

చరణం: చదువుంటే తీరుతుంది – మన చీకూ చింత
చదువుంటే నడుస్తాము – గెలుపు దారులంట
..చదువు.. ..చదవాలి..

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com